క్లుప్తంగా

క్రైస్తవులపై దాడులను అరికట్టాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న క్రైస్తవ సంఘాల నాయకులు

ఏలూరు(మెట్రో): మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతోన్న దాడులను అరికట్టాలని, కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలంటూ ఏలూరు జిల్లాలోని క్రైస్తవ సంఘాలు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు క్రైస్తవుల తరపున గురువారం వినతిపత్రం అందజేశారు. ప్రజలు స్నేహభావంతో, స్వేచ్ఛాయుత వాతావరణం జీవించేలా ప్రభుత్వాలు కృషిచేయాలని కోరారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో జిల్లాలోని మత పెద్దలు జ్యోతి రాజు, ఏబీ నిజర్ శాస్త్రి, ఐసీఎం బిషప్ రాజు, వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు పిళ్ల చరణ్, పీవీ రాజు, పండు జగదీష్, యోహాన్, అరుణ్, ఉదయగిరి కృపరావు, నిమ్మగడ్డ కుమార్, డీడీ కిషోర్, తలారి రత్నం తదితరులు ఉన్నారు.

మహనీయుల సేవలు ఆదర్శం



వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న కళాశాల ప్రతినిధులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): దేశ ఆర్థిక పురోగతికి ఎనలేని సేవలు అందించిన మహనీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పారిశ్రామికవేత్త, మైనింగ్ ఇంజినీర్ ఎం.వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక సీఆర్‌ఆర్ కళాశాల సీఐఐఈ, ఈడీసీ, ఎంబీఏ, ఐక్యూఏసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలైన ఆంధ్రా షుగర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్, టాటా గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షుడు భారత రత్న జేఆర్‌డీ టాటాల జయంతి, భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి వెంకటేశ్వరరావును కళాశాల యాజమాన్య ప్రతినిధులు సత్కరించారు. సీఆర్‌ఆర్ డిగ్రీ, ఇంటర్ కళాశాల కరస్పాండెంట్లు కేఎస్ విష్ణు మోహన్, కె.శివరామకృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్స్ కేపీ రామరాజు, ఎ.వీరభద్ర రావు, పీజీ కళాశాల ఇన్‌చార్జి డైరెక్టర్ వీఆర్‌ఎస్ బాబు, సీఐఐఈ, ఈడీసీ కోఆర్డినేటర్ తేరా రాజేష్, ఐక్యూసీ కోఆర్డినేటర్ జి.రాము పాల్గొన్నారు.

లబ్ధిదారుల వివరాలు ప్రదర్శించాలి

బీసీ, కాపు కార్పొరేషన్ ఈడీ పుష్పలత

ఏలూరు (టూటౌన్): బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అమలయ్యే పథకాల్లో లబ్ధిదారుల వివరాలను గ్రామ/వార్డు సచివాలయ నోటీసు బోర్డుల్లో తప్పనిసరిగా ఉంచాలని బీసీ, కాపు కార్పొరేషన్ ఈడీ ఎన్ పుష్పలత ఆదేశించారు. ఏలూరు కార్పొరేషన్ పరిధిలోని అశోక్ నగర్‌లోని 11, 33 వార్డు సచివాలయాలు, నరసింహారావుపేటలోని 35వ వార్డు సచివాలయాలను గురువారం ఆమె సందర్శించారు. బీసీ, కాపు కార్పొరేషన్ పథకాల లబ్ధిదారుల జాబితాను నోటీసు బోర్డుల్లో ఉంచాలని వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో బీసీ, కాపు కార్పొరేషన్ ద్వారా చేయూత, చేదోడు, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వంటి పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు పథకాలను అందించే విధంగా పనిచేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా వివిధ పథకాల లబ్ధిదారులతో ఈడీ పుష్పలత మాట్లాడారు. రిజిస్ట్రేషన్ల సందర్భంగా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో కాపు నేస్తం నాలుగో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ చురుగ్గా సాగుతోందన్నారు. ఇప్పటి వరకూ రెండు జిల్లాల పరిధిలో మొత్తం 53,025 మంది ఈ పథకంలో తమ వివరాలను నమోదు చేయించుకున్నట్టు చెప్పారు. ఏలూరు జిల్లా పరిధిలో 20,293 మంది, పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో 32,732 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వివరించారు. 45 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల కాపు మహిళలకు ఏడాదికి రూ.15 వేలు చొప్పున వరుసగా ఇప్పటికి మూడు విడతల్లో కాపు నేస్తం పథకంలో సొమ్ములు అందించామన్నారు. వచ్చే నెలలో నాలుగో విడత కాపు నేస్తం నిధులు విడుదలకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని చెప్పారు. కాపు నేస్తం నాలుగో విడత లబ్ధిదారుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఈడీ పుష్పలత తెలిపారు. అర్హులంతా ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.



అశోక్‌నగర్‌లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఈడీ

గ్రామాల్లో డ్రెయిన్ల అభివృద్ధికి ప్రణాళిక


ఏలూరు రూరల్: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆదేశాల మేరకు ఏలూరు మండల గ్రామాల్లో డ్రెయిన్లు, సీసీ రోడ్ల అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తున్నామని ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు అన్నారు. గురువారం ఆయన కాట్లంపూడి, జాలిపూడి గ్రామాల్లో ఆయన పర్యటించారు. వర్షాల కారణంగా ముంపు గురైన ప్రాంతాలను పరిశీలించి డ్రెయినేజీ వ్యవస్థపై నివేదిక రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారని చెప్పారు. ఇప్పటికే కోట్ల రూపాయలు వెచ్చించి మల్కాపురం, మాదేపల్లి, శ్రీపర్రు, గుడివాకలంక తదితర గ్రామాల్లో పక్కా డ్రెయిన్లు నిర్మించామని గుర్తు చేశారు. సుమారు 20 కిలో మీటర్ల సీసీ రోడ్లు వేశామని చెప్పారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు 11 గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించామన్నారు. చాటపర్రు, మాదేపల్లిలో ఫిల్టర్ బెడ్లకు మరమ్మతులు చేయించామని తెలిపారు. వేలాది మంది పేదల ఇళ్లకు ఉచితంగా కుళాయి కనెక్షన్లు ఇచ్చామన్నారు. తాజాగా కాట్లంపూడి, జాలిపూడి, ప్రత్తికోళ్లలంక తదితర గ్రామాల్లో సైతం పక్కా డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధి చేస్తామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని వివరించారు. ఎంపీపీ వెంట ఎంపీటీసీ కాకర్ల తంబి, వైఎస్సార్ నాయకులు గంగరాజు, సీహెచ్ రామతులసి తదితరులు ఉన్నారు.



కాట్లంపూడిలో డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరాజు, పార్టీ నాయకులు

కలువల కనువిందు





గత కొన్ని రోజులుగా విస్తారంగా కురుస్తోన్న వర్షాలకు చెరువులు, కాలువలు జల కళను సంతరించుకున్నాయి. గ్రామాల్లో మంచినీటి చెరువులు నిండి అందులో కలువ పువ్వులు కనువిందు చేస్తున్నాయి. ఏలూరు మండలం మల్కాపురం మంచినీటి చెరువులో చూపరులను ఆకట్టుకుంటున్న కలువల దృశ్యమిది.

– సాక్షి ఫొటో గ్రాఫర్/ఏలూరు

ఏలూరులో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశించారు. ఏలూరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రాఫిక్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది విధులు, పనితీరుపై ఆరా తీశారు. ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్స్ వద్ద ప్రజలకు అంతరాయం లేకుండా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనచోదకులు విధిగా హెల్మెట్ ధరించేలా, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించేలా అవగాహన కల్పించాలన్నారు. మైనర్లకు మోటారు సైకిళ్లు ఇవ్వటాన్ని నియంత్రించాలని చెప్పారు. త్రిబుల్ రైడింగ్, ఇష్టారాజ్యంగా రోడ్లపై అధిక వేగంతో మోటారు సైకిళ్లు నడిపే వారి విషయంలో కఠినంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. నగరంలో విజిబుల్ పోలీసింగ్, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.



ఏలూరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

మహిళలపై దాడులు అమానవీయం

ఏలూరు (టూటౌన్): మణిపూర్‌లో మహిళలపై జరుగుతోన్న దాడులు, హత్యలు, అత్యాచారాలు అమానవీయమని దళితసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ పేర్కొన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న మణిపూర్‌లో జరుగుతోన్న అరాచకాలకు కేంద్రం అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనలపై దేశ అత్యున్నత న్యాయ స్థానం జోక్యం చేసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మణిపూర్‌లో ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు. మణిపూర్‌లో మహిళలకు, క్రైస్తవులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాకర్లమూడి వెంకటరావు, దిరుసు పాముల పుష్ప, రావూరి నాగేశ్వరరావు, చీలి బాపూజీ, జంపల్లి సుధాకర్, శివుని కొండలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా విజయ్

ఏలూరు (టూటౌన్) : మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ కౌన్సిల్ (ఎంఎస్ఎంఈ) రాష్ట్ర వైస్ చైర్మన్‌గా ఏలూరుకు చెందిన కాట్రు విజయ్ నియమితులయ్యారు. ఈ పదవికి బీజేపీ జిల్లా ఇంటెలెక్చువల్ కన్వీనర్‌గా పనిచేస్తోన్న విజయ్‌ను భారత ప్రభుత్వం నియమించడం పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఏలూరులోని ఎంఎస్ఎంఈ కార్యాలయంలో గురువారం ఆయన్ని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా విజయ్ ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ఎంఎస్ఎంఈ సంస్థ కృషి చేస్తుందని, రూ.లక్ష నుంచి రూ.50 కోట్ల వరకు రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నడపన దాసభాస్కరరావు, ముద్దాని జ్యోతి కుమార్, మేకల శ్రీకృష్ణదేవరాయలు, తోట వరప్రసాద్, చేకూరి గణపతి, ఇట్టాల కృష్ణారావు, జి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విజయ్‌ను అభినందిస్తున్న బీజేపీ నాయకులు

జాతీయ విద్యావిధానంతోనే భవిష్యత్తు

దెందులూరు : కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానంతోనే విద్యార్థుల భవిష్యత్తు, ఉన్నత స్థితి భావిభారత తరానికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్ నాగేంద్రకుమార్ అన్నారు. గురువారం గోపన్నపాలెం కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ఎస్ చంద్రశేఖర్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ విద్యావిధానం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ భారతదేశ విద్యావిధానంలో అనేక మార్పులు, జాతీయ విద్యావిధానం 2020లో తీసుకొచ్చారన్నారు. త్రిభాష సూత్రం ప్రకారం విద్యార్థులందరూ తమ పాఠశాలల్లో మూడు భాషలు నేర్చుకోవాలని పాలసీ సిఫార్సు చేసినట్లు వివరించారు. మూడు భాషల్లో కనీసం రెండు భారతీయ భాషలుండాలన్నారు. కార్యక్రమంలో జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, సీఆర్‌రెడ్డి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయికుమారి, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రతినిధి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నాగేంద్రకుమార్

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

పెదపాడు: గతంలో ఎన్నడూ లేని విధంగా లక్షల కోట్ల రూపాయలతో పేదల సంక్షేమానికి కృషి చేస్తోన్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు అన్నారు. పెదపాడు మండలం కలపర్రు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 11 రకాలు ధ్రువ పత్రాలు అందిస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. సంక్షేమ పథకాలతో పాటు రేషన్ సరుకులు కూడా ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నట్లు తెలిపారు. వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ కుల, మత, వర్గ బేధం లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఏఎంసీ చైర్మన్ అప్పన కనక దుర్గా ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారిలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. స్థానిక సర్పంచ్ వట్రపు విష్ణుతులసి కోటిరెడ్డి, ఎంపీటీసీ కంభాల నాగరాజు, నాయకులు బత్తుల ఏసురాజు, ఏఎంసీ డైరెక్టరు బోదవరపు వెంకటేశ్వరరెడ్డి, వట్రపు గోవిందరెడ్డి, రావులపాటి బోస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గూడవల్లి కిరణ్‌కుమార్, ఎంపీడీఓ ఎస్ నిర్మలజ్యోతి, తహసీల్దార్ జి.విజయకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



కలపర్రులో లబ్ధిదారులకు ధ్రువ పత్రం అందిస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ

అర్హులందరికీ పథకాలు

పెదవేగి : అర్హులందరికీ నూరుశాతం సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 629 ధ్రువపత్రాలు అర్హులకు అందజేశామని చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, ఎంపీటీసీ, మాజీ ఎంపీటీసీ, మాజీ ఏఎంసీ చైర్మన్, ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్, ముండూరు సొసైటీ చైర్మన్ చెరుకూరి ప్రసాద్, నాయకులు గుత్తా ప్రసాద్, బొడ్డు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లగోకవరం గ్రామంలో అర్హులకు ధ్రువపత్రాలను అందించారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జగనన్న లేఅవుట్, ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి, ట్రిగార్డ్స్ ఏర్పాటు చేశారు. వలంటీర్‌లు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఇతర నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల పరిశీలన



కొవ్వలిలో ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డ్వామా పీడీ, ఇరిగేషన్ ఎస్ఈ

దెందులూరు : కొవ్వలి, పోతునూరు గ్రామాల్లో ముంపునకు గురైన వరి పొలాలను ఉపాధి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.రాము తదితరులు గురువారం పరిశీలించారు. రైతుల కష్టాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపు సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ముంపు నీరు అధికంగా ఉన్న పొలాల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సూచనల మేరకు ఉపాధి నిధులతో పనులు చేయిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, ఏఓ గద్దె రమేష్, ఏఈ సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు, ఏపీఓ దశరథ రామ్‌జీ, తదితరులున్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	114	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	24	చిక్కుడు కాయలు	44
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	48
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	07-10
బెండకాయలు	44	కంద	40
పచ్చిమిర్చి	64	బీట్‌రూట్	40
కాకర కాయలు	50	కీరా దోస	36
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	--
బీరకాయలు (పందిరి)	50	అల్లం	180-280
క్యాబేజీ	28	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	40	పాలకూర	12
దొండకాయలు	18	చుక్కకూర	12
బంగాళదుంపలు	26	తోటకూర	12
ఉల్లిపాయలు	24	గోంగూర	07
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	24-32	బఠాణీ	--
అనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	116
పొట్లకాయ(1)	15	చిలకడదుంప	44

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	33
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	32
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	41
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	21

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	29
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	31
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	28
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	30
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	33
ఏలూరు - బీహెచ్ఈఎల్	22.15	34820	24
ఏలూరు -బీహెచ్ఈఎల్	09.00	4794	రద్దు
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	33
ఏలూరు -తిరుపతి	16.00	4830	30

మద్ది ఆంజనేయస్వామి సన్నిధిలో అధికారులు

జంగారెడ్డిగూడెం రూరల్ : గురవాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారిని ఏలూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్, విశాఖపట్నం సీఐడీ డీఎస్పీ భాస్కరరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ ఈవో ఆకుల కొండలరావు శేష వస్త్రంతో వారిని సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

కోళ్లు దొంగిలించాడన్న నెపంతో..

ద్వారకాతిరుమల : కోళ్లు దొంగిలించాడన్న నెపంతో ఒక వ్యక్తిపై దాడిచేసిన ఇద్దరిపై స్థానిక పోలీస్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. ఎస్సై టి.సుధీర్ తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపురం గ్రామానికి చెందిన మురుగుల దుర్గారావు షెడ్డులోని కోళ్లు ఇటీవల మాయమయ్యాయి. అయితే వాటిని అదే గ్రామానికి చెందిన ముప్పిన సురేష్ దొంగిలించాడనే అనుమానంతో అప్పసాని ధర్మారావు, కొనకళ్ల అప్పారావు ఈనెల 25న రాత్రి కర్రలు, ప్లాస్టిక్ పైప్‌లతో దాడి చేసి గాయపరిచారు. బాధితుడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

కంప్యూటర్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): కంప్యూటర్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తున్నాయని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎకడమిక్, ఇండస్ట్రీ కౌన్సిల్ విభాగాధిపతి చంద్ర దశక అన్నారు. గురువారం స్థానిక రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా – స్టూడెంట్ చాప్టర్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల ఎండీ కె.సాయి రోహిత్ మాట్లాడుతూ భవిష్యత్‌లో తమ కళాశాలలో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్, సీఎస్ఐ ఎంసీ సభ్యుడు వింగ్ కమాండర్ డి.శ్రీనివాసు, కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు, సీఎస్ఈ విభాగం డీన్ పీఎం ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి



కలాం చిత్రపటం వద్ద నివాళులర్పించిన హెచ్‌ఎం శర్మ, ఉపాధ్యాయులు

దెందులూరు: భారతరత్న, దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా ఉన్నత స్థితిని పొందాలని కొవ్వలి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎంఎస్ఎస్‌వీజీ శర్మ అన్నారు. గురువారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతిని నిర్వహించారు. తొలుత పాఠశాల ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

వీఆర్ఏల సంఘం కార్యదర్శిగా గిరిబాబు

దెందులూరు: వీఆర్ఏల సంఘం ఉమ్మడి గోదావరి జిల్లాల కార్యదర్శిగా దెందులూరు మండలం దోసపాడు వీఆర్ఏ కొప్పర్తి గిరిబాబు గురువారం ఎన్నికయ్యారు. వీఆర్ఏ సంఘం అభివృద్ధి, బలోపేతానికి కృషి చేస్తానన్నారు.